# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 11-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:320 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## సెలక్షన్ వివాదం

పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ )లో తీవ్ర కలకలం రేగింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకి జట్టులో చోటు దక్కలేదన్న ఆగ్రహంతో ముగ్గురు స్థానిక క్రికెటర్లు అండర్-19 హెడ్ కోచ్ ఎస్. వెంకటరామన్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయమవగా, భుజం విరిగింది.



## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా లాహోర్

- స్విస్ ఎయిర్ క్వాలిటీ సంస్థ ఐక్యూఎయిర్ నివేదికలో వెల్లడి
- లాహోర్‌లో 353గా నమోదైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- కాలుష్యం, పొగమంచు కారణంగా పలు మోటార్‌వేల మూసివేత
- దేశం తీవ్ర పర్యావరణ సవాళ్లు ఎదుర్కొంటోందని నిపుణుల ఆందోళన

డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

పాకిస్థాన్‌లోని చారిత్రక నగరం లాహోర్ వాయు కాలుష్యంతో అల్లాడిపోతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఇది మొదటి స్థానంలో నిలిచింది. స్విస్ వాయు నాణ్యత సంస్థ 'ఐక్యూఎయిర్' విడుదల చేసిన నివేదిక ప్రకారం లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 353గా నమోదైంది.



## తిరుమలలో మరో స్కామ్

- మల్బరీ పట్టుకు బదులు పాలిస్టర్ శాలువాల సరఫరా
- పదేళ్లుగా నాసిరకం శాలువాలు అందిస్తున్న సంస్థపై ఆరోపణలు
- విజిలెన్స్ తనిఖీల్లో వెలుగు చూసిన భారీ మోసం

డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

కలియుగ దైవం తిరుమల శ్రీవారి సన్నిధిలో వరుస కుంభకోణాలు బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పరకామణిలో చోరీ, కల్తీ నెయ్యి సరఫరా వంటి ఘటనలు మరువక ముందే ఇప్పుడు పట్టు శాలువాల కొనుగోళ్లలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది.



## సర్పంచ్ అభ్యర్థి కోసం అల్లు అర్జున్ ప్రచారం

హైదరాబాద్,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. సినీ స్టార్ల అభిమానులను ఆకట్టుకోవడానికి సాంకేతికతను ఉపయోగించి వీడియోలు రూపొందిస్తున్నారు. అభిమాన నటుడి వీడియోతో తమకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలో ఓ సర్పంచ్ అభ్యర్థి అల్లు అర్జున్ వీడియోతో తనకు ఓటేయాలని కోరుతున్నాడు.ఎన్నికల సంఘం తనకు కేటాయించిన కత్తెర గుర్తుతో అల్లు అర్జున్ తన కోసం ప్రచారం చేస్తున్నట్లు ఏఐతో ఓ ఫొటో రూపొందించాడు. కత్తెర గుర్తు జెండా ఎగురుతుండగా తెల్ల చొక్కా, దానిపై కత్తెర బొమ్మతో ఉన్న అల్లు అర్జున్ ఫొటో ఇప్పుడు వాట్సాప్ లో చక్కర్లు కొడుతోంది.

# తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి

- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యం
- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన
- స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో స్టార్టప్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రకటించారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకుని స్టార్టప్ కంపెనీలను ప్రారంభించడమే కాకుండా కనీసం 1 బిలియన్ డాలర్ల కంపెనీలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. టి-హబ్ లో ఏర్పాటు చేసిన గూగుల్ స్టార్టప్‌లను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలన్న లక్ష్యంతో పని చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నా. అంటే కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలు ఎదగాలన్నారు. వీటిల్లో 2034 నాటికి కనీసం 10 స్టార్టప్‌లు సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని, 1998లో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఇద్దరు మిత్రులు కలిసి కాలిఫోర్నియాలో స్టార్టప్‌గా ప్రారంభించిన ఒక గ్యారేజీయే ఇప్పుడు గూగుల్‌గా అవతరించింది. ఇదెంతో స్ఫూర్తి దాయకమైన అంశమన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక విజన్‌తో ముందుకు సాగుతూ, ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలన్న లక్ష్యంతో రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పైన గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని, జాతీయ అంతర్జాతీయ కార్పోరేట్ ప్రతినిధుల సమక్షంలో తెలంగాణ రైజింగ్ విజన్‌ను ఆవిష్కరించామని సీఎం పేర్కొన్నారు



## లక్ష్యం ఉంటేనే.. దూసుకెళ్లగలం

- దేశంలోనే మెదటి గూగుల్ స్టార్టప్స్ కేంద్రం
- త్రీ ట్రిలియన్లపై విమర్శలు
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో కొత్త గూగుల్ ఫర్ స్టార్టప్స్ కేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు(మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన సందర్భంగా ఈ కేంద్రం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇదో కొత్త ప్రారంభం.. ఇదో కొత్త ప్రయాణం అన్నారు. స్టార్టప్స్ రంగంలో ఎన్నో అవకాశాలున్నాయని శ్రీధర్ బాబు సూచించారు. మా స్టార్టప్ లకు గూగుల్ మెంటర్ గా ఉండటం చాలా సంతోషకరంఅన్న ఐటీ మంత్రి ఇప్పుడు యూనికార్న్ సంస్థలకు ఏర్పాటు చేసే అవకాశం వచ్చిందన్నారు.యూనికార్న్ లను తయారు చేయడం కోసమే ఈ కేంద్ర ఉందన్నారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా పెట్టుకోవడంపై విమర్శలు వచ్చాయన్నారు. ఒక లక్ష్యం అంటూ ఉంటేనే ప్రగతి పథంలో దూసుకెళ్లగలం అన్నారు. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ



న్యూఢిల్లీ,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు.

## రైతులకు బీమా ఇచ్చింది కేసీఆర్ ఒక్కడే

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమం బుధవారం జరిగింది. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) బాండ్ల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆటోడ్రైవర్ లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దీక్ష సమయంలో ఉద్యమంలో పాల్గొన్న సబ్బండ వర్గాల్లో ఆటోడ్రైవర్ లు కూడా ముందుండి పోరాడారన్నారు.

## 'మీ డబ్బు మీ హక్కు...

### బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు

- రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మీ డబ్బును సులభంగా తెలుసుకునే అవకాశం
- క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమన్న ప్రధాని




న్యూఢిల్లీ,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది.బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు.

## రాజ్యాంగాన్నే సవరించాం

- రాజ్యాంగాన్నే మార్చాం.. బిజినెస్ రూల్స్ మార్చితే తప్పేంటి అన్న సీఎం
- అనవసర ఫైళ్ల సృష్టికి స్వస్తి పలకాలని అధికారులకు సూచన
- పాలన సులభతరం చేసేందుకు టెక్నాలజీని వాడుకోవాలని పిలుపు



అమరావతి,డిసెంబర్10,(నిజం చెప్తుతాం)

ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైతే బిజినెస్ రూల్స్‌ను మార్చడంలో తప్పేమీ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో ఎన్నోసార్లు రాజ్యాంగాన్నే సవరించుకున్నామని, అలాంటిది ప్రజల మేలు కోసం నిబంధనలు మార్చడానికి వెనుకాడాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం అమరావతిలో మంత్రులు, శాఖాధిపతులు, కార్యదర్శులతో నిర్వహించిన సదస్సులో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదు, అసలు అనవసరమైన ఫైళ్లను సృష్టించే విధానానికే స్వస్తి పలకాలి. పాలనను సులభతరం చేసేందుకు అధికారులు అనవసర నిబంధనలను తొలగించాలి" అని సూచించారు.

# నీటి సరఫరా నిర్వహణపై,నగరపాలక సంస్థ వార్డు అధికారులకు అవగాహన..





రామగుండం డిసెంబర్ 10, (నిజం న్యూస్) నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై నగర పాలక సంస్థ వార్డు అధికారులకు శారదా నగర్ ఉపరితల జలాశయ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు.క్షేత్ర స్థాయిలో పని చేసే వార్డు అధికారులకు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణపై అవగాహన కల్పించ వల్సిందిగా..అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు నగరంలో.. రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్న తీరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి.రామన్ వారికి వివరించారు. నగరంలోని 13 ఉపరితల జలశయాల ద్వారా..సుమారు 40,500 నల్లా కనెక్షన్స్ కు, నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు.ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిషన్ భగీరథ ద్వారా..మొర్మూర్ పంప్ హౌజ్,అక్కడి నుండి బి పవర్ హౌజ్ గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఆ తర్వాత గ్రావిటీ ద్వారా..నగరంలోని ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ లకు రక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించారు.నీటి శుద్దత ను పరీక్షించడానికి క్లోరిన్ టెస్ట్ చేయడంపై అవగాహన కల్పించారు.అమ ృత్ మిత్ర పథకం ద్వారా..స్వశక్తి మహిళలకు కూడా క్లోరిన్ టెస్ట్ పై అవగాహన కల్పించి వారి సహకారంతో టెయిల్ ఎండ్ పాయింట్ లలో కూడా,నీటి శుద్దతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అలాగే లీకేజీ మరమ్మత్తులను కూడా స్వశక్తి మహిళా సంఘాల ద్వారా..చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.తమ రోజు వారీ కార్యకలాపాల్లో..భాగంగా నీటి సరఫరా తీరును కూడా వార్డు అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ,ఏమైనా సమస్యలు గుర్తిస్తే సంబందిత లైన్ మెన్ తో పాటు ఇంజనీరింగ్ అధికారుల ద ృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సంధర్భేగా నగర పాలక సంస్థ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,నీటి సరఫరా సూపర్ వైజర్ శశి కుమార్,వార్డు అధికారులు పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**- స్వేఛ్ఛే,నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం:రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



రామగుండం డిసెంబర్,10 (నిజం న్యూస్)పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేఛ్ఛే నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో.. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్,కమాన్ పూర్,రామగిరి, మంథని,ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో,135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో..దండేపల్లి, జన్నారం,లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-538.ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ,ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి,గుంపుల) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి %శ% రోడ్,తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనగదు : 03 కేసు లలో 6,84,910 లక్షలు సిజ్‌లిక్కర్ సంబంధించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ 8,57,553 గంజాయి 03 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87,000పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30,000 మొత్తం విలువ 16,59,463రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగింది.గుంపులుగా తిరగడం, గొడవలకు,బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు,మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉ ల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు శాంతియుతంగా,ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# అయోధ్య గ్రామంలో బిఆర్ఎస్‌కు రాజీనామా

**- కాంగ్రెస్ పార్టీలో చేరిక**



మహబూబాబాద్, 10,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) బుధవారం అయోధ్య గ్రామపంచాయతీ పరిధిలో మాజీ ఉపసర్పంచ్ ఆంగోత్ సూర్య, సురేష్, ఆంగోత్ సేవ, మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుక రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు.ఈ సందర్భేగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు జీనుక రవీందర్ అభినందనలు తెలిపారుకాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడతాము. గ్రామ అధ్యక్షుడు సూచించిన మార్గంలో నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి క ృషి చేస్తాము" అన్నారు అయోధ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ చేరికతో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిద్దల సురేష్,చెక్కల రాజు, జనక నాగయ్య, ఉబ్బపెల్లి శ్రీనివాస్, భూక్య ఓంజి, భూక్య చిరంజీవి గుగులోతు శ్రీనివాస్,పుషోతు శంకర్,వాంకుడోత్ నరేష్, గుగులోతు రవి,వాంకుడోత్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం...

మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 10 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతరం శివారు ఆదర్శ పాఠశాల విద్యార్థి గుంటి ముని ప్రసాద్ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ స్క్వాష్ పోటీలలో పాఠశాల నుంచి వరంగల్ జిల్లా తరపున పాల్గొనగా అందులో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది .అని ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు తెలిపారు . మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో ఈనెల 11 నుంచి 14 వరకు జరిగే అండర్ 17 ఎస్ జి ఎఫ్ ఐ



జాతీయస్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమామహేశ్వర్ ని ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు, పిడి కె ఎస్ వర్మ, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రామగుండం నుండి పెద్దపల్లి వరకు కొత్త రైల్వే లైన్ కు మంజూరు అనుమతి..

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



రామగుండం డిసెంబర్ 10, (నిజం న్యూస్)పార్లమెంట్ ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్న అడిగే అవకాశము నాకు లభించింది.గత రెండు సంవత్సరాలలో అనేక రైల్వే ప్రాజెక్టులు మంజూరు కావటం జరిగింది.తాజాగా రామగుండం నుండి పెద్దపల్లి వరకు కొత్త రైల్వే లైన్ కు అనుమతి లభించింది.ఇందుకు గాను సుమారు రూ.4,000 కోట్లు నిధులు కోరారు.

అదేవిధంగా కుందన్‌పల్లి-దాదాపు రూ.100 కోట్లు,కున్నారం ఫ్లైఓవర్,మంథని వంతెన- దాదాపు..రూ.80 కోట్లు నిధులు అడగడం జరిగింది.ఈ పనులపై స్పష్టమైన టైమ్‌లైన్స్ ఏమిటని నేను ప్రశ్నించాను.రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి,త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.లైన్ స్థితిగతులు కూడా అప్‌డేట్ అయ్యాయని చెప్పారు.అదేవిధంగా,ఐటీ మంత్రిగా కూడా నేను పెద్దపల్లి ప్రాంతంలో ఒక మంచి సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను.అక్కడ ఐటీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరాను. ఇది పరిశ్రమల అభివ ృద్ధికి,ఉపాధి అవకాశాల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది. మన యువతకు ఇది గొప్ప అవకాశం.

మూడు-నాలుగు నెలల క్రితం ఒక సెమీకండక్టర్ ఫ్యాక్టరీ తెలంగాణకు రావాల్సి ఉండగా,దానిని ఆంధ్రప్రదేశ్‌కి మళ్లించారని విషయం లేవనెత్తాను. ప్రత్యేకంగా పెద్దపల్లి ప్రాంతంలోని యువత చాలా ప్రతిభావంతులు. ఉద్యోగాలు లేక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు.వారికి స్కిల్ డెవలప్‌మెంట్ కల్పించి,సెమీకండక్టర్ రంగంలో అవకాశం ఇస్తే మన భవిష్యత్ బాగుంటుందని నేను నా వాయిస్ వినిపించాను.వారు నాకు ఒక విపులమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా ఇచ్చారు. దానిని చదివి,దీనిపై సభలో మాట్లాడుతానని చెప్పాను. సానుకూలంగా ముందుకు వెళ్లి,ఈ ప్రాంతంలో సెమీకండక్టర్ ఫెసిలిటీ లేదా ఇన్రాస్ట్రక్చర్ సెంటర్ ఏర్పాటు చేయడానికై క ృషి చేస్తాను.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి

**- మున్సిపల్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి**

**- మున్సిపల్ కమిషనర్ కు ఎం సిపిఐ (యు) వినతిపత్రం**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 10(నిజం న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉన్నవారికి వేతనాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భేగా ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ , డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారని , నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన కూడా ఇప్పటివరకు మున్సిపల్ చట్టం ప్రకారం వేతనాలు చెల్లించడంలో పాలకవర్గాల విఫలమయ్యారని మండి పడ్డారు . ఏ గ్రామంలోనే ఆ గ్రామానికి బయోమెట్రిక్ ద్వారా హాజరు పద్ధతిని కొనసాగించాలని అన్నారు . విలీన గ్రామాల్లో ఉ పయోగించే వాహనాలను నర్సంపేట పట్టణంలో ఉ పయోగించకూడదని గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యాన్ని తొలగించి సమస్యలను పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి , జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ బలపరచిన అభ్యర్థులనే గెలిపించండి





**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య**

మహబూబాబాద్,10,డిసెంబర్,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) బుధవారం రోజు మహబూబాబాద్ పట్టణంలోని సిపిఎం పార్టీ భూ పోరాట కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి జి నాగయ్య మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సీపీఎం పార్టీ గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని అన్నారు ఎన్నికలు ఓనంగానే గ్రామాలలో రకరకాల జండాలు వెలుస్తాయని అటువంటి జెండాలు ప్రజలకు సమస్యలు ఉ న్నప్పుడు ఎప్పుడు కనిపించవని అటువంటి ఎన్నికల పార్టీలను కాకుండా ప్రజా పార్టీ అయినా సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కేరళ రాష్ట్రంలో ఏ విధంగా అయితే గ్రామాలు అభివ ృద్ధి బాటన నిలిచి విద్యా ఉపాధి అన్ని వసతులున్న రాష్ట్రం కేరళ పేదలు లేని రాష్ట్రంగా, ప్రకటించుకున్న ఏకైక రాష్ట్రం సిపిఎం పార్టీ పరిపాలిస్తున్న, కేరళ రాష్ట్రం అదే విధంగా మన కాడ కూడా అభివ ృద్ధి దిశగా బాటలు వెయ్యాలంటే సిపిఎం పార్టీని ఆదరించాలని అన్నారునిత్యవసర వస్తువులైన గ్యాస్,పెట్రోల్ వంటనూనె వంటి సమస్యల నుండి స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే భూ సమస్యలు కావచ్చు ఇతర గ్రామపంచాయతీ స్థాయి సమస్యలు రోడ్లు,నీళ్ల,రేషన్ కార్డులు,డబల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇల్లు,ముఖ్యంగా రైతు సమస్యలు ఉపాధి హామీ వంటి పథకాలు అందరికి అందించాలని పోరాటంలో ముందుండే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు ప్రభుత్వాలు మారినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారం దిశకు వెళ్లే మార్గం లేకుండా ఉందని సమస్య పరిష్కార దిశగా వెళ్లాలి అంటే సీపీఎం అభ్యర్థులను గ్రామ సర్పంచులుగా గెలిపించాలని అన్నారు ఎప్పుడూ పేద ప్రజలను అంటిపెట్టుకొని ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రతి సమస్య పై ద ృష్టి సారించి సమస్య పరిష్కారం కోసం పోరాటమే మార్గంగా పీడిత ప్రజలను సంఘటితం చేస్తూ ప్రజా పోరాటాలను నిర్వహిస్తున్న అభ్యర్థులను గెలిపించి ప్రజా పక్ష పాలకవర్గాన్ని ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు

# చొల్లేడులో నేను ఉన్నాను నన్ను ఆశీర్వదించండి

**- ప్రజాసేవలో వంగూరు అశోకు ఎవరు సాటి లేరు**

**- పదవి లేకున్నా ప్రజల కోసమే వెతుకులాట**



మునుగోడు డిసెంబర్ 10 (నిజం న్యూస్): ప్రజలంటే వారికి ఎనలేని ప్రేమ నిత్యం ఏదో ఒక సేవ కార్యక్రమంలో ముందేసుకుంటూ, పేదలకు అండగా నిలుస్తారు పదవులు లేకున్నా ప్రజా క్షేత్రంలో మెదిలే వంగూరి అశోక్ చేసిన సేవలు అంతా ఇంత కాదనే చెప్పుకోవాలి, ఆపద సమయంలో అన్నదమ్ముల అభయస్తం, ఎందరినో కాపాడింది, సమయం దొరికితే చాలు, ప్రజలకు ఏదో ఒకటి చేయాలని ఆలోచించే వంగూరు అశోక్, స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా నిలిచారు. అభివ ృద్ధికి క్షమిస్తున్నారు, ఆపదలో ఆదుకునే నేతను అందలం ఎక్కించాలని ఆలోచిస్తున్నారు, పదవి లేకున్నా ప్రాణంలో ప్రజలను కాపాడుతూ వస్తున్నారు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో ముందడుగు వేస్తూ స్థానిక సమరంలో నిల్చున్నాను నిల్చున్నాడు, ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివ ృద్ధికి, మరెన్నో సేవా కార్యక్రమాలు, చేస్తూ ప్రజలను కాపాడుకుంటానని వంగూరి అశోక్ అంటున్నారు, తనకు కేటాయించిన రిమోట్ గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను, ఆయన చేసిన సేవలను నెరవేర్చుకుంటూ, వంగూరి అశోక్ గెలుపుతో గ్రామం మరింత అభివ ృద్ధి చెందుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు...

# అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు డిసెంబర్ 10 (నిజం చెపుతాం ) ఆలేరు మున్సిపల్ పరిధిలోని బహదూర్ పేటలో సంగి ఎల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వ్యక్తిగతంగా వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ₹10,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు బీర్ల ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యం కూడా అందజేశారు.బాధితులకు ధైర్యం చెబుతూ,ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎ.ఏజాస్,బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్,కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు,వట్టిపల్లి సోద్దిమల్లయ్య,కూళ్ల బిక్షపతి,వట్టిపల్లి సిద్దిరాజు,పల్లె శ్రీనివాస్,వట్టిపల్లి లక్ష్మణ్,సంగి మైసయ్య,కమ్మపల్లి శివకుమార్,కాసుల భాస్కర్,పర్శ నరేష్,శ్రీను,తిరుపతి,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం

**- సర్పంచ్ అభ్యర్థి కదిరే లింగయ్య**



మునుగోడు డిసెంబర్ 10(నిజం న్యూస్) మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో సిపిఐ, బిజెపి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చొల్లేడు గ్రామం భారీ ర్యాలీ తో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి కదిరిలింగే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అదేవిధంగా అర్హులైన వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని అన్నారు. అలాగే కత్తెర గుర్తుపై ఓటేసి నన్ను గెలిపిస్తే రోడ్లు మౌలిక వసతులు గ్రామ అభివృద్ధి గ్రామ దేవతల పండుగలు నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం మరణించిన కుటుంబాలకు ఆర్థిక చేయూత అందజేస్తూ గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా అన్నారు.గ్రామ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష**

**- మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





రామగుండం డిసెంబర్ 10,( నిజం న్యూస్)పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికలసిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగేహొ మంథని,ముత్తారం, రామగిరి,కమానపూర్, కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని,కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని,చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి,సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సామాగ్రి,ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు,ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి,వైద్య శిబిరం, అల్పాహారం,భోజన వసతి,ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్,జడ్పీ సీఈవో నరేందర్,ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఆరికిరేవులు - ఎమ్మెల్యే నల్లమిల్లి నేతృత్వంలో ముందడుగు



బిక్కవోలు డిసెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్) అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలవాలని లక్ష్యంగా, ఆరికిరేవుల గ్రామం కోసం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృషా రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్లో విశేష హర్షాన్ని కలిగిస్తున్నాయి.గడచిన 18 నెలల కాలంలోనే ఆరికిరేవుల గ్రామ అభివృద్ధికి రూ. 2.50 కోట్లకు పైగా నిధులు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే ఈ నిధులతో గ్రామ రూపురేఖలు మారుతున్నాయి.4 సిస్సీ రోడ్ల నిర్మాణం పూర్తి,ఆరికిరేవుల నుండి కొంకుదురువెళ్ళు తారురోడ్డు నిర్మాణం పూర్తి,గ్రామానికి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 43 లక్షలు,మార్కెట్ షెడ్లు, వాటర్ బోర్లు కోసం రూ. 7 లక్షల నిధులు మంజూరు.ఈ పనులు త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రారంభం కానున్నట్టు అధికారులు తెలిపారు.అదే కాకుండా, రానున్న రోజుల్లో ఆరికిరేవుల గ్రామాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు అదనపు నిధులు తీసుకురావడానికి ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.గ్రామాన్ని అభివృద్ధిపరంగా అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి అందిస్తున్న సహకారం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# గోపాలపురంలో కార్యకర్తలను సస్పెండ్ చేసిన మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్రాల వీరారెడ్డి

హుజూర్ నగర్ డిసెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ గోపాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని సస్పెండ్ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారుఆలాగే పార్టిలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు అదేవిధంగా సస్పెండ్ చేసిన కార్యకర్తలు నందిగామ శీను కాల్వ వీరేశ్వర కాల్వ ఉపేందర్ మెలిశెట్టి బ్రహ్మం కాల్వ రాంబాబు రాజేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సస్పెండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకురి అంజయ్య. మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యంగళ్ రెడ్డి రాంచంద్రారెడ్డి ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య.కాల్వ రంగయ్యకాల్వ పెద్ద వెంకటేశ్వరావు. భూరుగడ్డ పిఎసిఎస్ డైరెక్టర్ షేక్ బందెల్లి. మాసంపల్లి సైదులు చీకురి మల్లిఖార్జున్. వేలిశెట్టి ఆంజనేయులు.శ్రీ అభయ ఆంజనేయ దేవాలయ మాజీ చైర్మన్ చీకురి రామయ్య యర్రబోలు అనిల్ చీకురి గోవింద రావు. నందిగామ సుందరయ్య.రెమిడాల నర్సింహారావుషేక్ నాగుల్ మీరా. తదితరులు పాల్గొన్నారు



# జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలి





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, డిసెంబర్ 10 (నిజం ప్రతినిధి):జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కలిసి కాకినాడ రూరల్ వాకలపుడి నుంచి అన్నవరం వరకు నిర్మించిన జాతీయ రహదారి భూ సేకరణ పురోగతి, కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై రెవెన్యూ,కెఎస్ఈజెడ్, ఎన్.హెచ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ, సెజ్ భూములు వివరాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ పోర్టును జాతీయ రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా వాకలపుడి నుంచి అన్నవరం వరకు నిర్మించిన జాతీయ రహదారికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. నిరీ త సమయంలోగా భూ సేకరణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్ఈజెడ్ లిమిటెడ్ కింద కాకినాడ డివిజన్, పెద్దాపురం డివిజన్ పరిధిలో ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన భూమి 930.176 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు రెవెన్యూ, కెఎస్ఈజెడ్, శాఖల అధికారులు సమన్వయతో పనిచేసి, సెజ్ భూములను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి, ఎస్ఈజెడ్ ఎస్డీసీ ఎన్.శ్రీధర్, కాకినాడ సెజ్ జీఎం ఎం.శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సర్పంచ్ అభ్యర్థి గణపతి ఉమ్మర ప్రచారం

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 10 (నిజం చెబుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిలోని రామతీర్థం గ్రామంలో స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గణపతి. వార్డ్ మెంబర్లతో కలిసి బుధవారం నాడు గడపగడపకు తిరిగారు ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం నేను కృషి చేస్తాను స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ సురేష్ కుమార్ శెట్కార్ గారి అండ దండలతో నిధులను తెప్పించి మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మీకు హామీ ఇస్తున్నాను కావున స్థానికంగా మీ ముందు ఉండే నాకు ఈ అవకాశాన్ని ఇస్తూ మీ అమూల్యమైన



ఓటును వేసి నన్ను గెలిపించగలరని పెడుతున్నాను అని అన్నారు ఈయన వెంట వాడు మెంబర్లు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నశాముక్త భారత్ ప్రతి ఒక్కరి కర్తవ్యం



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 10(నిజం చెపుతాం నేటి యువతరం చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను కుటుంబాలను సర్వనాశనం చేస్తున్నారని అందుకు కారణమైన మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందడానికే నాసాముక్త భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ ఇన్చార్జి హెచ్ఎం రాజశేఖర్ అన్నారు ..బుధవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్య శాఖ, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలలో బాలల హక్కులు,చట్టలపైన, పిల్లల రక్షణ మరియు భద్రత అంశాల(బాల్య వివాహాలు, బాలల పైన లైంగిక వేదింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకర్మిక నిర్ములన, ఫైర్ సేఫ్టీ, విపత్తుల నుండి జాగ్రత్త సైబర్ క్రైమ్, సైబర్ బిల్లింగ్, పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు
ఎన్ . విఠల్,జె.ప్రకాష్, మరియు నాశముక్తు భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ఉమేరా, ఎన్ హెచ్ఈడబ్లు నర్సింలు,హేడ్ కానిస్టేబుల్ రవీందర్ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు రాజయ్య, చంద్ర శేఖర్ ఆచార్య,హమీద్ , విద్యార్థులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న డాక్టర్ డి ఓం ప్రకాష్

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 10 నిజం చెబుతాం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓం ప్రకాష్ మానవత్వం చాటుకున్నారు. ఒక బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన మహిళను చూసిన డాక్టర్ ఓం ప్రకాష్ వెంటనే స్పందించారు. సంఘటనా స్థలంలోనే నిలిచి చరవాణి ద్వారా అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, బాధితురాలిని మెరుగైన చికిత్స కోసం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భలో ఆయన చేసిన సేవను గుర్తించిన స్థానికులు డాక్టర్ ఓం ప్రకాష్‌కు అభినందనలు తెలియజేశారు.

# ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి

**- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**



సూర్యాపేట డిసెంబర్ 10(నిజం చెపుతాం) డిసెంబర్ 11 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూర్యాపేట మండల పరిధి ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని సూర్యాపేట పంక్షన్ హల్ నందు విధులు నిర్వహణపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ గారు తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర యాలు తీసుకోవద్దని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు కోరారు.

# మానవ హక్కులు ఈయుగంలో అత్యవసరం

**- డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు**
**- తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంటు అధారిటీ సభ్యులు మరియు మాజీ ఆర్టిఐ చీఫ్ కమిషనర్-**



కోదాడ, డిసెంబర్ 10 ( నిజం చెపుతాం)సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల పై అవగాహన సదస్సును కోదాడలోని ఆర్కే కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించినారు ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మానవ హక్కులు ఈ యుగంలో అత్యవసర అని ఈ అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది ఏ దేశం అభివ ృద్ధి చెందాలంటే మానవ హక్కుల పరిరక్షణ మరియు చట్టాల అమలు తప్పనిసరి అని అన్నారు సామాజిక ఆర్థిక సాంకేతిక రంగాలలో ఎంత వేగంగా మార్పులు వచ్చినా ప్రతి మనిషి యొక్క ప్రాథమిక ఆశయాలు మాత్రం ఒకటేనని సురక్షిత జీవనం సమానత్వం గౌరవం న్యాయం మరియు అవకాశాలు ఇవి ప్రత్యేక అక్కులు కావు ఇవి మానవునికి సాహజ సిద్ధంగా లభించాల్సిన హక్కులు మానవ. హక్కులంటే జీవించే హక్కు, స్వేఛ్ఛ ,విద్య ఆరోగ్యం ,సమానత్వ అభివ ృద్ధి స్వేఛ్ఛ ఇవి మనిషిని వివక్ష, అన్యాయం, దోపిడీ నుండి రక్షిస్తాయి కావున మానవ హక్కులు ఈ యుగంలో అత్యవసరమని చెప్పడం అంటే నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సవాలను ద ృష్టిలో ఉంచుకొని ఈ హక్కులను మరింత బలపరాల్చిన అత్యవసరం గుర్తుచేయడం ఉన్నదని మానవ హక్కులు ఈ అత్యవసరం మాత్రమే కాదు రేపటి శాంతి ప్రగతి మరియు సమానత్వానికి పునాది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యాత్ర మాద కృషా రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చేకూరి శివ, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి ఏసు పాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నం సత్యనారాయణ రావు లక్ష్మి కాంతారెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అహ్మదు, కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, సైదులు, కొమ్మారెడ్డి జోసెఫ్ రెడ్డి, గోవిందరెడ్డి, మజాహారు, రషీదు నాగేంద్రబాబు, పున్నయ్య, అఖిల్, నిఖిల్, శ్రీను, మాతంగి శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలు కల్లా విద్య దానం చాలా గొప్పది



హుజూర్ నగర్ డిసెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ తిలక్నగర్లో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న నిరుపేద విద్యార్థినికి 5000 రూపాయలు చదువు నిమిత్తం సహాయం అందిస్తున్న తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ సాధన కమిటీ సభ్యులుహుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న పేద విద్యార్థినికి చదువుల నిమిత్తం 5000₹,రూపాయలు విద్యార్థిని తల్లి కుడితెట్టి కమల గారికి అందించడం జరిగింది, అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ అన్ని దానాలోకల్లా విద్యా దానం చాలా గొప్పదని, చదువు ఉంటేనే ప్రతి వ్యక్తి మేధావిగా ఎదుగుతారని, సమాజంలో పేద కుటుంబంలో ఉన్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరు కూడా చేతనైన సహాయం చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించాలని ,ఒక్క చదివే సమాజానికి వెలుగునిస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చదువుతోనే దేశం గర్వించే విధంగా మేధావి అయ్యాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చేతనైన సహాయం సమాజంలో చేయాలనే మాట్లాడారుఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపుడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుక, తిలక్నగర్ పెద్ద మాలలు, కుడీతొట్టి ఇర్మియ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కమిటీ సభ్యులు కోలపుడి డేవిడ్, మాద ఏసు, మామిడి వసంత్, కోలపుడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, కోల్లపూడి సాగర్, శివనేని అబ్రహం, కుడితిట్టి సుధీర్, మామిడి ఇశ్రాయేలు, మామిడి కోటేశ్వరరావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్, కుడితొట్టి మధు, కోల్లపూడి దినేష్, భారతం జయరాజ్, మామిడి నవీన్, కోలపూడి రాజశేఖర్, కుడుతొట్టి ఏసు, మామిడి సామెల్, తిరుపతిరావు, మామిడి డేవిడ్, గోలి రాజు, విక్రమ్, నిఖిల్, సన్నీ, పేతురు, అశోక్, ఇసాక్, సైదులు, సుధాకర్, సందీప్, కోలపుడి పద్మ, రాగి విజయ రాణి, తదితరులుపాల్గొన్నారు

# గొమ్ముగూడెం. తేగడ. పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు వీరే



**- తేగడ గ్రామపంచాయతీ సం సర్పంచ్ అభ్యర్థులు.. జమ్ముల - మురళితేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పింగాల రాంబాబు**
**- గొమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి.. పోడియం ఆదిలక్ష్మి**
**- గొమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్.. పోడియం అనురాధ**
**- తేగడ గ్రామపంచాయతీ సర్పంచ్ బిజెపి అభ్యర్థి.. బూ బోడిక సందీప్**

చర్ల డిసెంబర్ 10 (నిజం చెపుతాం..) గొమ్ముగూడెం. తేగడ. పంచాయితీలో ఇంటింటి కి వెళ్లి నాయకులు కార్యకర్తలు పోటా పోటీగా సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు తమ గుర్తులు చూపిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.. పంచాయతీ అభివ ృద్ధి పదంలో నడవాలంటే పోటీలో ఉన్న మా అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా . గొమ్ముగూడెం గ్రామపంచాయతీ ఉమ్మడి సిపిఐ కాంగ్రెస్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పోడియం ఆదిలక్ష్మి. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పోడియం రమాదేవి, తేగడ గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పింగాల రాంబాబు. బి. ఆర్ఎస్. సర్పంచ్ అభ్యర్థి జమ్ముల మురళి. బిజెపి సర్పంచ్ అభ్యర్థి బోడిక సందీప్. పోటీలో ఉన్నారు.. బుధవారం సాయంత్రం సర్పంచ్ పదవి ఎవరిని వరిస్తుందో అప్పటివరకు వేచి చూడాలి.

# రామాపురం గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నుకుంటే నీటి కొరత తీరుస్తా

**- గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లుల అనుమతులకై కృషి- వేమూరి సతీష్**



కోదాడ, డిసెంబర్ 10(నిజం చెపుతాం)కోదాడ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గ్రామపంచాయ సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామంలోని వాటర్ ట్యాంకులను నిర్మించి మంచినీటి కొరతను తీరుస్తానని సర్పంచ్ అభ్యర్థి వేమూరి సతీష్ అన్నారు బుధవారం గ్రామములో పెద్ద ఎత్తున వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం (రామాపురం) గ్రామపంచాయతీఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా వేమూరి సతీష్ అనే నేను పోటీ చేస్తున్నాను ఎన్నికల గుర్తు ఉంగరం పై గ్రామ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల ,నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా గ్రామంలో ఉన్న నిరుపేదలకు సుమారు 200 గ ృహాలు అవసరం ఉన్నదని తెలిపారు.ఇల్లు కావాల్సిన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని ఈ విషయాన్ని అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించేందుకు క ృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న కాలనీలలో ప్రజల నీటి కొరత తీర్చేందుకు నా సొంత ఖర్చులతో నాలుగు బోర్లు వేయించి మినీ వాటర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల నీటి కొరత లేకుండా కంకణం కట్టుకొని సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు తన గుర్తు ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు ఈ కార్యక్రమంలో తిప్పిరిశెట్టి క ృష , పాయల కోటేశ్వరరావు, రాయబారం వెంకటేశ్వర్లు, కీత వెంకన్న నల్లబోతు సత్యనారాయణ షేక్ హసన్, గన్నా అశోక్, టిప్పరిశెట్టి కిరణ్, వేముల వెంకటేష్ ,షేక్ ఖాసిం ,మీసాల లింగయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా దొప్పలపూడి వినోద్ చౌదరి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన పి ఎ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్, డి ఎస్ ఆర్ కె ప్రసాద్.**






శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బుధవారం రోజున మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందరరేగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినోద్ చౌదరిని శాలువలతో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి పుష్ప గుచ్ఛంలను అందించి హ ృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందరరేగా హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అనంతరం మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నాగ సాయిబాబా ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందరరేగా వినోద్ చౌదరి మాట్లాడుతూ.. నా పుట్టిన రోజు సందరరేగా నన్ను ఆశీర్వదించిన పెద్దలు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ లకి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లకి ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఈ సందరరేగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# చర్ల మండలంలో విస్తృత పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**- ఆసుపత్రి సేవలు- ఎన్నికల ఏర్పాట్లు-మహిళా యూనిట్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్**



భద్రాచలం డిసెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మ ృణాల్ శ్రేష'తో కలిసి బుధవారం చర్ల మండలంలో విస్త ృత పర్యటన నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు మరియు గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్ష చేస్తూ పలు కీలక సూచనలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మొత్తం మౌలిక సదుపాయాలను సవివరంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరికరాల పనితీరు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రికార్డు లు పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న లీకేజీలు, మరమ్మత్తులు,గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివ ృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు.తరువాత కలెక్టర్ చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను సవివరంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్లు, స్టాంపులు, ఫారమ్లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్–లాక్ సిస్టమ్ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, విశ్రాంతి గదులు, భోజన సదుపాయాలను కూడా పరిశీలించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి భోజనం చేశారు.తరువాత కలెక్టర్ సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, వెబ్కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షించారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తి స్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బరీ్ చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ విధానం, నాణ్యత, నిల్వ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలపై సభ్యులతో చర్చించారు. ఇప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ, పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యూడిషల్ కోర్ట్ ప్రాంగణంలో మానవ హక్కుల దినోత్సవం



భద్రాచలం డిసెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జ్యూడిషల్ కోర్టు ప్రాంగనంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా న్యాయమూర్తి శివ నాయక్ పాల్గొన్నారు.ఈ సందరరేగా న్యాయమూర్తి వి శివ నాయక్ మాట్లాడుతూసమాజం లో అందరికీ గౌరవం, స్వేఛ్ఛ న్యాయం' అనే నినాదంతో ఈకార్యక్రమాన్నిజరుపుకుంటున్నారని అన్నారు.జాతి, కులం,లింగం లేదా మరే ఇతర హెూదాతో సంబంధం లేకుండా మానవలందరకి స్వేచ్ఛా, సమానత్వం,భావ ప్రకటన లాంటి మౌలిక హక్కులుఉంటాయి.పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటరాని అన్నారు.అనంతరం అడిషన్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని మాట్లాడారు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ ప్రజలందరకి తమహక్కు పై అవగాహన కల్పించే లక్ష్యం తో ఏటా డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు.హక్కుల పరిరక్షణ కు తీసుకోవలసిన చర్యలు గురించి తెలుసుకోవడం, వాటి రక్షణ కోసం పోరాడుతున్న వ్యక్తులు, సంస్థలను గౌరవించడం కోసమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు ఈ కార్యక్రమం లో హై కోర్టు న్యాయవాది దేవల్ల రాఘవులు,భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి పి శ్రీనివాసచారీ, సి హెచ్ నాగ అంబేద్కర్, అవులూరు సత్యనారాయణ, బండారు రమేష్, లలిత, సంధ్య, కోర్టు సిబ్బంది, కోర్టు పీసీ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆసుపత్రి సిబ్బంది పనితీరు.. అభినందనీయం..





### - పోలింగ్ బూతులను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్

– చర్ల డిసెంబర్ 10 (నిజం చెపుతాం ) జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భుదవారం మండలంలో విస్త ృత పర్యటన చేశారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. సబ్ కలెక్టర్ మ ృణాల్ శ్రేష్టతో కలిసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్ష చేశారు పర్యటనలో భాగంగా ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరికరాల పనితీరు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రికార్డు లు పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న లీకేజీలు, మరమ్మత్తులు, గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివ ృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అనంతరంచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్‌లు, స్టాంపులు, ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్-లాక్ సిస్టమ్‌ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, విశ్రాంతి గదులు, భోజన సదుపాయాలను కూడా పరిశీలించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి సంయుక్తంగా భోజనంలో పాలుపంచుకున్నారు సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, వెబ్‌కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షించారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తి స్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు ఇప్పపువ్వు సేకరణ విధానం, నాణ్యత, నిల్వ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలపై సభ్యులతో చర్చించారు. ఇప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ, పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట. తహసిల్దార్ ఎం శ్రీనివాస్. ఎంపీడీవో. ఈ. దయ్య.ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో



గరిడేపల్లి డిసెంబర్ 10 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం పొనుగోడు బంకు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందిన జలగం సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ అప్పన్నపేట గ్రామస్తులు బుధవారం రోజు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి గంటల పాటు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సిద్దయ్య మ ృతదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి ప్రధాన రహదారిపై బీష్మించుకుని గ్రామస్తులు కూర్చోవడంతో ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. గంటసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సిద్దయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మ ృతుడి బంధువులు డిమాండ్ చేశారు. గంటల పాటు సాగిన రాస్తారోకో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు సర్ది చెప్పడంతో చివరకు ఉపసంహరించుకున్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించాలి

### - ఎన్నికల అసిస్టెంట్ అధికారి మనోజ్ కుమార్..

మాడ్గుల, డిసెంబర్ 10(నిజం చెపుతాం):మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు పోటీ అభ్యర్థుల ఖర్చుల వివరాలను 15 తేదీ వరకు నమోదు చేయాలని ఎన్నికల అసిస్టెంట్ అధికారి మనోజ్ కుమార్ అభ్యర్థులకు సూచించారు .మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోటీ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరిగేందుకు ఆయా గ్రామాల ప్రజలు, పోటీ అభ్యర్థులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్




ఎలక్షన్ అథారిటీ అధికారిని విజయలక్ష్మి,ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# భయపెట్టి నేరాంగీకారం చేయించడం నేరం




### - జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్ నగర్ డిసెంబర్ 10 నిజం చెప్పుతా న్యూస్ భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీకరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి మత లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని అలాగే చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేఛ్ఛా సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందరాలేలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్ధనీయమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలక ృష్ , నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ లూర్తు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# కుంటాల కే గ్రామంలో బిఆర్ఎస్ ఏకగ్రీవమైన సర్పంచ్ -వార్డు సభ్యులు

### - అనిల్ అన్న తోడు ఏకగ్రీవల జోరు



నేరడిగొండ డిసెంబర్ 10(నిజం న్యూస్, రిపోర్టర్ ):ఈ రోజు నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో మండల కేంద్రనికి చెందిన కుంటాల – కె గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా ఈ రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సర్పంచ్ రాథోడ్ సావిత్రి వీరికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ,పల్లెలు ఇలా ఏకాభిప్రాయం తో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం ఇలానే ప్రతి గ్రామ ఐక్యంగా ఉంది. ఏకగ్రీవల వైపు అడుగులు వేస్తూ గ్రామ పంచాయతీ అభివ ృద్ధి బాటలు వేయడం చాలా మంచి ఆలోచన అని అన్నారు. కుంటాల గ్రామ అభివ ృద్ధి నావంతు క ృషీ ఎప్పుడూ ఉంటుంది అని అన్నారు.గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు 8 మంది వార్డు సభ్యులు సర్పంచ్ రాథోడ్ సావిత్రి ప్రేమ్సింగ్.ఉప సర్పంచ్ శ్రీనివాస్.వార్డు సభ్యులు ,చీటి రాజు,ఎల్లుల లలిత,పులడి నవీన,బంక సరిత,శ్రీనివాస్ రాథోడ్,ఆడే ప్రేమ్ సింగ్,బట్టు స్వప్న,ఆడే సవిత ఏక్రీవంగా ఎన్నికయ్యారు వీరందరికీ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వీరితో పాటు గ్రామస్తులు,యూత్ సభ్యులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ డిసెంబర్ 10( నిజం న్యూస్, రిపోర్టర్ ):ఈ రోజు నేరడిగొండ మండలంలోని లఖంపూర్ గ్రామానికి చెందిన గౌస్ ఉద్దీన్ ఇటీవలే అనారోగ్యాం తో స్వర్గియూలైనా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గౌస్ ఉద్దీన్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరితోపాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధులను అధికారులు బాధ్యతయుతంగా నిర్వహించాలి






### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

డిసెంబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.బుధవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్





డిసెంబర్ 10( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా జనరల్ ఆబ్జర్వర్ ఐయేష మస్రత్ ఖానం మంగళవారం పెంబి వండలంలోని యాపాలగూడ గ్రామపంచాయతీ ని సందర్శించారు. పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలీస్టేషన్లకు చేరుకునే ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను ఆబ్జర్వర్ సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేపే మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని ఆమె స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా బూత్లకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆబ్జర్వర్ స్పష్టం చేశారు.

# ఆర్జీయూకేటీలో వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పై అంతర్జాల సదస్సు"




డిసెంబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ – బాసరలో లైబ్రేరీ విభాగం ఆధ్వర్యంలో ఎస్.ఏ.జి.ఈ.జర్నల్స్ వారు వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ వేదికగా వెబినార్ నిర్వహించబడింది. విద్యార్థులు, పరిశోధకులకు ఆర్టికల్ వినియోగం, జర్నల్ యాక్సెస్, ఆథర్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.జి.ఈ. ఆర్గనైజర్ రేణు రానా, షాగున్ గోయల్ మరియు గ్రంథాలయ అధికారి డా.కె. అరుణ జ్యోతి, టెక్నికల్ అసిస్టెంట్ అర్చన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని సంయుక్తంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

డిసెంబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తొలి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఖానాపూర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంయుక్తంగా పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సంబంధించి చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్ సూచించారు. ఎన్నికల రోజు ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# విద్యుత్ శాఖ ఇంజనీర్‌కు సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 ( నిజం చెపుతాం)నారాయణపేట విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ గా బదిలీపై నారాయణపేట ప్రమోషన్ లో వచ్చిన సందర్భంగా భారతీయ కిసాన్ సాంగ్ నారాయణపేట జిల్లా తరపున పూల బొక్కతో మరియు శాలువాతో సన్మానించిన రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప. జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి. సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్. పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప స్వామి. ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ మరియు బాపనపల్లి రాము జాజాపురం లక్ష్మీకాంత్. అదేవిధంగా డి ఈ నరసింహారావు. డిఇటి జితేందర్ నాథ్ ఏడి ప్రదీప్ కుమార్ వెంకటేష్ విద్యుత్ అధికారులు పాల్గొనడం నారాయణపేటకు ఎస్సీ గా వచ్చిన సందర్భంగా గౌరవార్థం రైతుల సమస్యలపై మీకు అప్పుడప్పుడు పరిష్కరించి న్యాయం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనని కలవవచ్చు విద్యుత్ సమస్యలు మా సంస్థల ద్వారా అందరికీ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అందుకు ప్రతి ఒక్క ధన్యవాదాలు రైతులు తెలపడం జరిగింది

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన పట్టణ బీజేవైఎం నాయకులు



జడ్చర్ల డిసెంబర్ 10, (నిజం చెపుతాం) బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ జడ్చర్ల మీదగా వెళుతుండగా స్థానిక నాయకులు కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా సర్పంచులుగా వాడు మెంబరులుగా ఎన్నికల బరిలో నిలుచుంటే గెలిపియ్యడానికి సిద్ధంగా ఉన్నామని అందుకు బిజెపి కార్యకర్త సమగ్రంగా పనిచేయాలని గ్రామ గ్రామాన మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లకు వివరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ బీజేవైఎం నాయకులు బుక్కా నవీన్ పిట్టల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో ఘర్షణ...
# కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య తీవ్రమైన పోటీ



జడ్చర్ల డిసెంబర్ 10, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలం నసరుల్లాబాద్ గ్రా మంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడిక్కిం ది. పోటీలో ఉన్న కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య ఘర్షణ జరిగింది.

మహబూ బ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం నస రుల్లాబాద్ గ్రామంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్య దర్శి భార్య హేమలత బీ ఆర్ ఎస్ మద్దతు తో సర్పంచి పదవికి పోటీ లో ఉండగా, కాంగ్రెస్ పార్టీ మద్దతు తో గ్రామానికి చెందిన నిర్మల బాల స్వామి పోటీలో ఉ న్నారు. ఈ క్రమం లోనే బుధవారం ఉదయం ఇంటింటి ప్రచారం చే స్తుండగా, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసు కుంది. గ్రామంలో ఇరు వర్గాలు బహా బాహికి దిగినవి.ఇదే వి షయమై సమాచారం అందుకున్న పోలీసులు రంగం లోకి దిగి ఇరు వర్గాలను చెద ర గొట్టారు. అనంతరం ఇరు వ ర్గాలు ఆందోళ నకు దిగడం తో పాటు ఒకరి పై ఒకరు పోలీసుల కు పిర్యాదు చేసు కున్నారు.

## మున్సిపాలిటీ పనులను పరిశీలించిన కమిషనర్



జడ్చర్ల డిసెంబర్ 10, (నిజం చెపుతాం) ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 14 కోట్ల వర్కులను పరిశీలించడం జరిగినది, నాగర్ కర్నూల్ రోడ్డు ఏరియాలో పరిశీలించడం జరిగినది మరియు కావేర మ్మపేట దగ్గర జరుగుతున్న నిర్మాణ పనులను మరియు నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం ప్రక్కన రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించుట కోసం పరిశీలించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో జి లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్, విజయ భాస్కర్ రెడ్డి ఇ ఈ, మల్లేష్ డి ఈ, చంద్రశేఖర్ ఏడి కరెంటు డిపార్ట్మెంట్ వారు పర్యవేక్షణ చేయడం జరిగింది తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగినది

## కొత్తగూడలో మంత్రి సీతక్క అభిమానికి ప్రత్యేక సన్మానం



కొత్తగూడ, డిసెంబర్ 10 నిజం న్యూస్ విజయనగరం ప్రాంతానికి చెందిన ప్రముఖ బట్టల వ్యాపారి లచ్చన్నకు నేడు ప్రత్యేక గౌరవం దక్కింది. మంత్రి సీతక్క గారి వీరాభిమాని అయిన లచ్చన్నను నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లు రమేశ్ స్వయంగా కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామంలో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా రమేశ్, మంత్రి సీతక్క ఫోటో ముద్రించిన ప్రత్యేక టీ-షర్ట్‌ను లచ్చన్నకు బహుమతిగా అందజేశారు. అక్క ఫోటో ఉన్న టీ-షర్ట్ అందుకోవడం పట్ల లచ్చన్న ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు ఈ గౌరవం అందించిన బోల్లు రమేశ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం హర్షాతిరేకాల మధ్య సాగింది.

# బాద్మి రవి శంకర్ గారి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డ



జడ్చర్ల డిసెంబర్ 10 (నిజం చెపుతాం) మండలం కేంద్రంలోని చంద్ర గార్డెన్స్ దగర నిర్మించిన సుకుధా హాస్పిటల్ బాద్మి రవి శంకర్ ఆహ్వానం మేరకు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసి రవి శంకర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణ శైలిని, అందులోని అత్యాధునిక సదుపాయాలను ప్రత్యేకంగా అభినందించారు. విశాలమైన ప్రాంగణం, సుందరమైన భవన నిర్మాణం, రోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, మరియు అంకితభావంతో పనిచేసే నర్సులు మరియు ఇతర సిబ్బంది ఈ ఆసుపత్రికి గొప్ప బలం అని ప్రశంసించారు. సేవా దృక్పథంతో ప్రజలకు, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నత వైద్య సేవలందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. రోగుల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య రంగంలో నాణ్యతను మరియు పారదర్శకతను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వివిధ రంగల నిపుణులు, ప్రముఖ వైద్యులు, ఆసుపత్రి నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్లు, కార్మికులు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అందరూ ఆసుపత్రి సేవలను మెచ్చుకుంటూ, దాని విజయానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే తండ్రి కూచుకుల్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదిమి శివకుమార్ ఆస్పత్రి యజమాని బాదిమి రవిశంకర్ డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ సూర్య ఉదయ్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ వీణాశివ కుమార్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్పీ శబరీష్





**- ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పోలీసుల కఠిన నిఘా**

మహబూబాబాద్,10,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)కేసముద్రం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ బుధవారం సందర్శించారు. రేపటి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లను సమీక్షించిన ఆయన, అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 163 సెక్షన్ బి ఎన్ ఎస్ అమల్లో ఉంటుందని తెలిపారు పోలింగ్ బూత్ నుంచి 100%-%200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు ఉండటం వల్ల ప్రజలు అనవసరంగా గుమిగూడకూడదని సూచించారు పోలింగ్ కేంద్రాల లోపలకు సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్లు, ఇంకుబాటిల్లు, ఆయుధాలు, పెన్నులు లాంటి వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు.ఓటర్లు క్యూ లైన్ పద్ధతి పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు అలాగే పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు వెంట తీసుకురావాలని సూచించారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో బయటి వ్యక్తులు గ్రామాల్లో ఉండకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారుఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీ, ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రజల్లో భరోసా కల్పిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు పూర్తికావడానికి పోలీసులు కట్టుదిట్టంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవ

**- సిసి రోడ్, అన్న ప్రసాద షెడ్ ప్రారంభరూ. 8 లక్షల సొంత నిధులతో అన్న ప్రసాద షెడ్ నిర్మాణం**

**- ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే**



జడ్చర్ల డిసెంబర్ 10, (నిజం చెపుతాం)అయ్యప్ప దీక్షధారులతో కలిసి బిక్ష చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిమున్సిపాలిటీలోని కల్వకుర్తి రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అవసరమైన అభివృద్ధి పనులకు అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సిసి రోడ్‌ను మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయించారు. నూతనంగా నిర్మించిన ఈ సిసి రోడ్డును ఎమ్మెల్యే నేడు స్వాములతో కలిసి ప్రారంభించారు.అలాగే స్వీయ నిధులతో రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించిన "అన్న ప్రసాద షెడ్" ను కూడా ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. దేవాలయం అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా ముందుకు రావడం స్థానిక భక్తులు అభినందించిన అంశంగా నిలిచింది.ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షధారులతో కలిసి అనిరుద్ రెడ్డి పారంపరిక బిక్ష కార్యక్రమంలో పాల్గొని భక్తులతో స్నేహపూర్వకంగా సంభాషించారు.దేవాలయ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే ప్రత్యేక ఆసక్తి, ప్రజా సేవ పట్ల చూపుతున్న అంకితభావం స్థానిక భక్తుల హర్షాన్ని సంపాదించి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు గురుస్వాములు దాచ చంద్రయ్య రంజిత్ బాబు రాపోతుల శ్రీనివాస్ గౌడ్ ఇతర స్వాములు పాల్గొన్నారు

## శానిటేషన్ లో పనిచేసే మొకద్దాంలను కొనసాగించండి..

**- నర్సారీలో పనిచేసే కార్మికులను కొనసాగించండి..**

**- ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్**

**- అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె.అరుణశ్రీకి ఏఐటీయూసీ పలు సమస్యలపై వినతి పత్రం..**



రామగుండం డిసెంబర్ 10,( నిజం న్యూస్)ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్ లు బుధవారం రోజున, అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జే అరుణశ్రీకి పలు సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగంలో పనిచేసే పది మందిని నాలుగు డివిజన్ లాకు ఒక జోన్ గా..ఏర్పాటు చేసి ఆ జోనుకు ఒక మొక ద్దాంను నియమించడం జరిగింది.అలా పదిమంది పనిచేస్తున్నారు.గత 8 సంవత్సరాల పైగా, పనిచేస్తున్నటువంటి వారిని ఇతర పనులకు వాడుకోవడం మానుకోవాలని తక్షణమే వారి స్థానాలకు వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అట్లాగే మున్సిపల్ ప్రాంతంలోని నర్సరీలో పనిచేస్తున్నటువంటి నర్సరీ కార్మికులను శానిటేషన్ విభాగానికి పంపియడం సరైన విధానం కాదని వారు గత 20 సంవత్సరాలుగా నర్సరీలో పనిచేస్తున్నారని తక్షణమే వారిని నర్సరీలో కొనసాగించాలని, అడిషనల్ కలెక్టర్ ను కోరడం జరిగింది.ర్యాగ్ పిక్కర్ కార్మికులను కూడా ఆదుకోవాలని వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె అరుణ శ్రీ స్పందించి ఏఐటీయూసీ ఇచ్చిన వినతి పత్రంలోని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**- పసర ఎస్సై అచ్చ కమలాకర్**



గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 10(నిజంచెపూతాం)గోవిందరావుపేట మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పసర ఎస్ఐ అచ్చ కమలాకర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 140 మంది పోలీస్ సిబ్బంది తో భద్రత ఏర్పాట్లు చేశామని ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పోలింగ్ స్టేషన్ వద్ద అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత నిర్వహించాలని సిబ్బంది పోలింగ్ స్టేషన్ దాటి వెళ్ళరాదని ఈ క్రమంలో పలు రాజకీయ నాయకులు ర్యాలీలు ప్రదర్శన నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పని చేయాలన్నారు ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలు ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలన్నారు ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు పోలింగ్ కేంద్రంలోకి వచ్చి వెళ్లే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలన్నారు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు ఈ నంబర్లను సంప్రదించాలని చెప్పారు పసర ఎస్సై. 8712670085, పోలీస్ స్టేషన్ నెంబర్. 87126 70086

# యూరియా కొరతతో రైతులు విలవిల,ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి






**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తాటిపాక మధు.**
**- పవన్ కళ్యాణ్ రైతులతో ఫోటోలు కాదు వారి గోడ వినండి**
**- రైతులను ఆదుకోవాలని పిఠాపురంలో సిపిఐ ధర్నా**

కాకినాడ, డిసెంబరు 10 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా యూరియా కొరతతో పిఠాపురం నియోజకవర్గ రైతులు విలవిలాడుతున్నారని రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ పొలాల్లో ఫోటోలు దిగకుండా నిజంగా రైతులు వద్దకు వెళ్లి వారి గోడి వినాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు బుధవారం సాయంత్రం స్థానిక వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం వద్ద సిపిఐ రైతు సంఘం సంయుక్తంగా నిరసన ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు వచ్చిన విద్యుత్ బిల్లు రద్దు చేయాలని. సీడ్ బిల్లు ముసాయి దా పై జాతీయ రైతు సంఘాలు వ్యవసాయకార్మికసంఘాలు, రైతు మార్కెట్ కమిటీలు, వ్యవసాయ రంగ నిపుణులు తో చర్చించి వారి సలహాలు సూచనలు పరిగణన లోఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, నియోజక వర్గ కార్యదర్శి సకా రామకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనువాస్ రావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ, రైతులు దొరబాబు, వెంకన్న దొర, నాగిరెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు వ్యవసాయ శాఖ ఏడీ పి స్వాతి కి వినతి పత్రం అందజేశారు.కి తీసుకుని బిల్లు పార్లమెంటు లో పెట్టాలని మధు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిబంధనలు సడలించి రైతు ఉ త్పత్తులు ముఖ్యంగా
ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంట
లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేసేందు కు వెంటనే చర్యలు చేపట్టాలని.
మార్కెట్ ధరలు పడిపోయిన అరటి,బత్తాయి, నిమ్మ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని
కౌలు రైతులకు అన్నదాత సుఖీ భవ పథకం అమలు చేయా లని బేంక్ రుణాలు మంజూరు చేయా లని,వ్యవసాయ ఉద్యాన మరి యు తదితర పథకాలు అమలు చేయాలని.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన బీజేపీ నాయకులు



బజార్హత్నూర్ డిసెంబర్ 10(నిజం చెపుతాం) మండల కేంద్రనికి చెందిన బీజేపీ నాయకులు తడక శ్రీనివాస్ బీజేపీ యువజన సంఘం అధ్యక్షుడు,గంట రవి, గంగయ్య, నర్సయ్య, రమణ,సల్మాన్ ఖాన్,శేఖర్, మహేందర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమీక్షంలో బుధవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలో సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్చ సాయన్న, చట్ల వినీల్, డబ్బుల చంద్ర శేఖర్, చట్ల విలాస్,తరుణ్ మరియు బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల కే గ్రామంలో బి ఆర్ ఎస్ ఏకగ్రీవమైన సర్పంచ్ - వార్డు సభ్యులు

**- అనిల్ అన్న తోడు ఏకగ్రీవల జోరు**



నేరడిగొండ డిసెంబర్ 10(నిజం న్యూస్, రిపోర్టర్ ):ఈ రోజు నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో మండల కేంద్రనికి చెందిన కుంటాల – కె గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా ఈ రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సర్పంచ్ రాథోడ్ సావిత్రి గారు వీరికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ,పల్లెలు ఇలా ఏకాభిప్రాయం తో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం ఇలానే ప్రతి గ్రామ ఐక్యంగా ఉ ంది. ఏకగ్రీవల వైపు అడుగులు వేస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధి బాటలు వేయడం చాలా మంచి ఆలోచన అని అన్నారు. కుంటాల గ్రామ అభివృద్ధి నావంతు కృషీ ఎప్పుడూ ఉంటుంది అని అన్నారు.గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు 8 మంది వార్డు సభ్యులు సర్పంచ్ రాథోడ్ సావిత్రి ప్రేమ్సింగ్.ఉప సర్పంచ్ శ్రీనివాస్.వార్డు సభ్యులు ,చీటి రాజు,ఎల్లుల లలిత,పులడి నవీన,బంక సరిత,శ్రీనివాస్ రాథోడ్,ఆడే ప్రేమ్ సింగ్,బట్టు స్వప్న,ఆడే సవిత ఏక్రీవంగా ఎన్నికయ్యారు వీరందరికీ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వీరితో పాటు గ్రామస్తులు,యూత్ సభ్యులు ఉ న్నారు.

# మోడరన్ హైస్కూల్ లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభం





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 10..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి.ఎం.డి.మోడరన్ హైస్కూల్ లో బుధవారం కోలాహలంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు వెలిగించారు. అనంతరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లుతో కలిసి స్పోర్ట్స్ వీక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిఈటి శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.అనంతరంజి. వి.రావు మాట్లాడుతూ... ప్రతి అకాడమిక్ ఇయర్ లో క్రమంతప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా,వారి అభిరుచికి అనుగుణంగా వివిధ ఆటల్లో ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... అత్యుత్తమ మార్కుల సాధనతో పాటు వివిధ క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యం చాటుకునేందుకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రీడల పట్ల మక్కువ పెంచేలా స్పోర్ట్స్ వీక్ లో విభిన్న గేమ్స్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల వల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వై. రాజు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతకమే- సమరశంఖం..!

**- అనపర్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి కోటి సంతకాల సేకరణ..**
**- రాబోవు రోజుల్లో ప్రజాభిష్టం మరువవద్దు...**




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):ఎన్.డి.ఏ ప్రభుత్వం చేపట్టిన పలు విశయాల్లో, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న “ప్రజా ఉద్యమం %-% కోటి సంతకాల సేకరణలి పూర్తయ్యిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి కూటమి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న నేపథ్యంలో, ప్రజల గూటికి వెళ్లి, వారి మనోభిప్రాయాలు తెలుసుకొని, మండల పరిధిలో ఉ న్న గ్రామాల్లో స్థానికులు, స్థానిక మండల మీడియా సమక్షంలో, విజయవంతంగా కోటి సంతకాల సేకరణ పూర్తయ్యిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి తెలిపారు. ఈ విషయంలో భాగంగా అనపర్తి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలను ప్రజల సమక్షంలో, మీడియా సమక్షంలో ప్రదర్శించి, అనంతరం సేకరించిన సంతకాల పత్రాలను ప్రత్యేక బాక్సుల్లో ఉంచి, జెండా ఊపి ప్రత్యేక వాహనం ద్వారా జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పంపించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నేడు (డిసెంబర్ 10వ తేదీ, బుధవారం) మధ్యాహ్నం 02:00 గంటలకు,లిలిఅనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభం కానుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కావున నియోజకవర్గంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత విజయవంతం చేయాలని ఆయన మనవి చేశారు.

# హలో బీసీ,ఛలో ఢిల్లీ, “పార్లమెంటు ముట్టడి” కరపత్రం ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 10(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద,హలో బీసీ...ఛలో ఢిల్లీ...డిసెంబర్ 15,16 తేదీలలో..శీతాకాల పార్లమెంటు సమావేశాలలో,దేశంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,సామాజిక రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి,బీసీ కుల జనగణన చేసి,బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలనీ,తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ...అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఆమోదించాలనే ప్రధాన డిమాండ్ తో..హలో బిసి,ఛలో ఢిల్లీ,”పార్లమెంటు ముట్టడి” కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,బీసీ సంఘం వలిగొండ మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,మాజీ కౌన్సిలర్ విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహాచారి,సిపిఐ నాయకులు సామల శోభన్ బాబు,పూమార్ విక్రమ్,రాజు,రమేష్, సత్యనారాయణ,రామచందర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# వారసత్వ భూమి వందకే రిజిస్ట్రేషన్

**- ఏ.పి ప్రభుత్వం నిర్ణయం.**
**- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సాఫ్ట్ వేర్ అప్ డేట్**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వం ఆస్తులు విషయంలో నిర్ణయం తీసుకొంది. ఆంధ్రప్రదేశ్ లో కుటుంబ వారసత్వం విషయంలో జరుగుతున్న పలు విషయాలు గమనించి నిర్ణయం తీసుకొన్నట్లు తెలియవచ్చింది. ఏ.పి లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ లో కొన్ని ఇబ్బందులు జరుతున్నాయని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది.రూ.10 లక్షల లోపు వారసత్వ ఆస్తులు రూ.100 కే రిజిస్ట్రేషన్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ లో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ను మరింత సులభతరం చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. రూ.10 లక్షల లోపు విలువ గల వారసత్వ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం ఇకపై కేవలం రూ.100 మాత్రమే వసూలు చేయనున్నారు. రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఈ మేరకు మార్పులు చేసి, సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేశారు. మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభించామని, కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వారసత్వ ఆస్తుల విలువ రూ.10 లక్షలు దాటితే రిజిస్ట్రేషన్ కోసం రూ.1000 వసూలు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు



ఆలేరు డిసెంబర్ 10 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలో నేడు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో బందోబస్తు పటిష్టంగా అమలు చేస్తోంది.జిల్లా అదనపు డీసీపీ,ఏసీపీ యాదాద్రి పర్యవేక్షణలో,ఆలేరు ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు,సుమారు 150 మంది పోలీసులు ఎన్నికల బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.సమస్యాత్మకంగా గుర్తించబడిన గ్రామాల్లో అర్మేడ్ పోలీసులతో అదనపు భద్రతను కల్పించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద భద్రతా సిబ్బంది మోహరింపు పూర్తి చేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేని ర్యాలీలు,సమావేశాలు నిర్వహించవద్దని,ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని,పోలీసులు అభ్యర్థులకు మరియు కార్యకర్తలకు స్పష్టమైన సూచనలు చేశారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎటువంటి వెనువిమ్మడిలేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.ప్రజలు ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా,నిష్పక్షపాతంగా సాగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# అన్నవరం దేవస్థానంలో నూతన ఈఓ నియామకం



నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో) అన్నవరం :గతంలో అన్నవరం దేవస్థాణంలో పనిచేసిన సుబ్బారావు పై, పలు అవినీతి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, దేవస్థానం అప్రదిస్ట పాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈఓ సుబ్బారావు రాజకీయంగా చివరి వరకు ఎన్ని పైరవీలు చేసినా సాగలేదు.అన్నవరం దేవస్థానంలో ఈఓ సుబ్బారావు చేసిన తప్పును గమనించి అయనకు మూడునామాలు పెడుతూ తిలోదకం ఇచ్చి సాగనంపుతూ, నూతన దేవస్థానం ఈఓ గా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ అధికారి ఎం. హరి. జవహర్ లాల్ వేంద్ర త్రినాధరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట విషయంలో, అవినీతికి తావివ్వక తనకున్న అనుభవంతో భక్తులకు సంభందించిన అన్ని విషయాలలో ప్రత్యేక ప్రాధాన్యత నిస్థానని, ఆలయానికి శ్రద్ధ వహిస్థానని ఆయన పేర్కొన్నారు.